[illegible] ...తిరువాను,

...ను. సామాన్యముగ ప్రతిపంక్తి పదంలరు ...తులందు హెచ్చుగ నుండుటచే అట్టిచట సామాన్యముగ విత్తుట మంచిదికాదు.

ఇంతవరకు వ్రాసిన యంశములనుబట్టి, పం...టపటి, జొన్న, చెరుకు మొదలగు వానిని ...వటవలె సులభమయిన పనిగాదని తెలియును. ...పట్నం ఉత్తర తాలూకాలలోకంటె వర్షము ...గ కురియుటచేతను, నేల తేలికగనుండుట ...గోదావరి జిల్లా అన్నింటి ప్రదేశములందు ...లను పండించుట ఎల్లప్పుడును కష్టసాధ్యమే ...తే గట్టిపూన విత్తులను వేసిన కొంత పంటను ...టకే జిల్లాలో కొంత అవకాశముగలదు. మారు పరిశోధనల యుత్పత్తి స్థానమునందు ఈపద్ధతి ...వదముగ నుండెను. రైతులు శ్రమకు గానక్కిన ...లు విత్తు సులభముగ సంపాదించవచ్చును. ...పట్నం జిల్లా ఉత్తర తాలూకాలో వాగావళి ...యుద్ధ ప్రదేశములంతీ సస్యమును పైరుచేయు ...చాల అవకాశముగలదు. దక్షిణ తాలూకాలో ..., తెల్లినల్ల, గోస్తని మొదలగు నదుల యొద్దనున్న ...క్షేత్రమున సాగుచేయవచ్చును. గంజాం జిల్లా ...ద నెట్టి ప్రదేశములందు జనుములను పండింపవచ్చును.

జీలుగ.

...పచ్చిరొట్టయెరువునకు పనికివచ్చు జీలుగ, జనుము ...జేయుముకాదు. కొన్ని సంవత్సరముల క్రిందట ...యు శాఖవారిచే వంగ దేశమునుండి తెప్పింప...ను. ఈ విత్తులు సాహుకార్లవద్దదొరకవు. రైతు...లకు కావలసిన విత్తులను ఇతర రైతులవద్ద నుండి ...శ్రమకు సహానమునందు వ్యవసాయ [illegible] ...ద్వారా గాని సంపాదించుకొనవలసి యున్నది. ...త్తుల నష్టయు, ఉత్తర సర్కారులలోనే గాక ...ధాని యందటనుగూడ అనవృష్టి కారణముగనే ...ది. కావలసినన్ని విత్తులు లభించుట కష్టము ...ని. పచ్చిరొట్టయెరువునకు జీలుగయొక్క ప్రాశ...ను గమనించినయెడల ఆయా జిల్లాలలో నీ...ను పండించుట ఎంత ముఖ్యమైనపనియో తెలి...ను. ఈపని [illegible] ...ను వ్యవసాయ శాఖవారు దే[illegible] తెప్పించియివ్వక తప్పదు [illegible] ...త్తి పర్గెం కల్పులు! ప్రా...గును. విత్తుటకుపై పండింపబడు మొదల [illegible] రైతుంకి తెప్పించు జనప ...ముపరిచే జీలుగ విత్తనములను నాణ్యముగ ...కొద్దిపు భాగుగ మొలవని విత్తులను ...వచ్చునుండును. గోదావరి జిల్లాలో అ...విత్తులెగాక ప్రక్క జిల్లాలకుగూడ ...విత్తులను పండింప నవకాశముగలదు. సారు...ట క్రమే పండింపబడు వరి నేలలో ...ముందు ఈ విత్తులను నవంబరులో చల్లినయెడల ...15 రోజులో కాకె కాసి, మరి పడిపోను రోజ...కొక్కటిగ్ధముగను, ఇందుకు వ్యయమంతగా ...కోతకాలము నష్టమువేని దినుటచే నీ కాంప ...ప్రశ్నము గనుండును. ఈ కాలపు పైరు

చల్లిన కొద్దికాలమునకే పూయు బారంభించుటచే లోపకులోచల్లినంత బాగుగ పెరుగదు. కావున పంట కొంత తగ్గును. సామాన్యము ఎకరమునకు 1,3 బస్తా లగును. పునాసవరులు కోయునప్పుడు ఈ విత్తులు చల్లినయెడల నీచేను కొంత బాగుగ పెరిగి హెచ్చుపంట నిచ్చును. కాని వరిచేను కోసినపెనుక నేల యువక లేక అధికాహాఫ్రకరిగ నుండవలెను.

10. విశాఖపట్నం జిల్లాలో పరిస్థితులు జీలుగ పంటకంత యనుకూలముగలేవు. కాని ఉత్తర తాలూకాలలో, జనుము చల్లుకాలమునకే జీలుగలను జల్లి కొంతవరకు పండింపవచ్చును. జనుముకంటె జీలుగ పంట ఆలస్యముగ పండును. కావున దీనిని ఆగష్టు సెప్టెంబరు నెలలలో చల్లవలెను. జనుము, జీలుగయు నొకే కుటుంబములోని జాతులైనను, జనుమునకు హానిచేయు గొంగళిపురుగులు దీనికంతగా నష్టము కలుగచేయవు. దక్షిణ తాలూకాలో పల్లపు పొలములలో జీలుగను నవంబరులో చల్లవచ్చును. కాని పంట రెండు బస్తాల కెక్కువగాదు.

11. విత్తులకొరకు నీలి గోదావరి లంకలలో మాత్రమే సాగు చేయబడుచున్నది. అచట దీని నితర సస్యములతో కలిపి సాగుచేయుదురు. నీటికి బలమైన నేల కావలెను. ఇది ఆలస్యముగకూడ ఫలించును. కావున విశాఖపట్నం జిల్లాలో దీనిని విరివిగ పైరుచేయుట కవకాశములుతక్కువ. విత్తులకు చాల గిరాకిగలదు. గోదావరి జిల్లాలో విరివిగ పండించుట కవకాశములు గలవు.

సం. ఏ. సి. ఎడ్మాండ్సు,
(వ్యవసాయ) డిప్యూటి డైరెక్టర్,
1-వ సర్కిల్, విశాఖపట్నం.

—(o)—

గంజాం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, తూర్పుకృష్ణా, పశ్చిమ కృష్ణా గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, ఈ మండలములలో సత్యాగ్రహము ప్రారంభమైనది- ఉప్పుచేసి విక్రయిస్తున్నారు- యింతవరకు అరెస్టులులేవు.

♦ ♦ ♦

ఆంధ్రదేశ నాయకులు.

మహర్షి సాంబమూర్తిగారు, కొండ వెంకటప్పయ్యపంతులు టంగుటూరు, ప్రకాశం పంతులు, కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు, డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు, ముట్నూరు కృష్ణారావు పంతులు అయ్యదేవర కాళేశ్వరరావు డాక్టరు సుబ్రహ్మణ్యంగారు. దండు నారాయణ రాజుగారు మొదలగు వారంతా ఉప్పు సత్యాగ్రహం ప్రారంభించి చేస్తున్నారు.

♦ ♦ ♦

స్త్రీలు.

గుంటూరులో శారదా నికేతన సంస్థాపకురాలు ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు 15 మంది స్త్రీలతో సత్యాగ్రహం ప్రారంభించబడిరి.

♦ ♦ ♦

గంపలగూడెం కుమారరాజాగారు 58 గురు కాంగ్రెసు సైనికులతో పశ్చిమ కృష్ణాజిల్లాలో ప్రచారం చేస్తున్నారు.

* * *

గుంటూరుజిల్లాలో 10 తేది వరకు 614 మంది వాలంటీరులగా చేరినారట-

* * *

గుంటూరుజిల్లాలో 9 తేది 100 మందిన్ని 10వ 100 మందియు కొండా వెంకటప్పయ్య పంతులుగారి అధినాయకత్వమున ఉప్పుసత్యాగ్రహము జరిపిరి. పోలీసులు అరెస్టు చేయలేదు,

... ...

దేశభక్త వెంకటప్పయ్యపంతులు విశ్వదాత నాగేశ్వరరావుపంతులు వేసారపు చిన వెంకటదాసయ్య చౌదరిగార్లు బందరువద్ద చిన్నాపురమునుండి ఉప్పు తీసుకొనివచ్చుచుండ పోలీసుసూపర్నెంటు ఉద్యోగులు బలవంతముగ ఉప్పును లాగుకొన్నారట వెంకటప్పయ్యగారి చేతులోనుండి ఉప్పులాగుకొనుటకు 8 మంది బలము ఉపయోగించినారట,

... ...

కాకినాడలో 210 ఉప్పుపొట్లాలు కొన్న వారంతా బహిరంగముగా తమ పేర్లను సభాధ్యక్షునికి ఇచ్చినారట.

♦ ♦ ♦

శ్రీరంగగూడా స్వరాజ్యపు ఉప్పుపొట్లాలను అమ్ముటకు రాజమండ్రి మొదలగు పట్టణములలో తయారుఅగుచున్నారు-

... ...

పశ్చిమగోదావరి జిల్లాలో 5వ తేది వరకు సత్యాగ్రహనిధికి వసూలైనద్రవ్యము,

రూ 6182—10—3 లు

... ...

రేపాల పట్టాభిరామిరెడ్డిగారు ఒక్కవరపు రామిరెడ్డిగారుగూడ స్వరాజ్య ఉప్పుమీద పాటలు కట్టినారు,

—(o)—

దేశబంధు అసోసియేషన్, నెల్లూరు.

ఈ అసోసియేషన్ వారి అన్నవస్త్రదాన సమాజమువారి యాజమాన్యమున శ్రీయుత చెరుకుమూడి లక్ష్మీనరసయ్యగారు తెలుగు సంవత్సరాది రోజున 50 మందివికలాంగులకు ఒక్కొక్కరికి 1/4 సేరుబియ్యమును ఆమరురోజున 80 మందికి అన్నదానమును జరిపినందులకు యీ అసోసియేషన్ వారెంతయు కృతజ్ఞులు.

పి. వి. సుబ్బరావు
ఆర్గనైజింగు సెక్రెటరి.

—o—

రెండవ పేజీ తరువాయి

ముతలతో దీనికేమి కారణమని ప్రశ్న పుట్టును. ఈ పేరు అర్థవిరామంబే యీ ప్రశ్నకు ప్రత్యుత్తరము కాగలదు. జమీందారీరైతు అను పద సంయోగ మునకు యీ మూడువిధములగు అర్థము సాధ్యముగా యున్నది. (1) జమీందారీయొక్క రైతు అని అర్థ తెచ్చును. (2) జమీందారీయును రైతును యొక్కటికే కర్మధారయము (3) జమీందారీ రైతును అని తెంపి తత్ప్రకారముతో ద్వంద్వము యిన్నివిధముల సమన్వయించగల యీపత్రిక యీ పేరు విషయమున ప్రశ్నించుట కెంతేమియు అవకాశము లేదు. ఒకను కుమున ఒకానొకడు జమీందారు (భూస్వాము) మరియొకమునకు వారే 'రైతు' (భూమిని యీవాడు సేద్యము చేయుచువాడు) ఒక జనము బహుసంఖ్యాకులు భూస్వాములుగను, రైతులుగను కూడ యున్నారు. (Ryots & Land Lord) యట్టి వారికి యొకన్నిహితులయినను కలుగజేయుచున్నది. వెంకటగిరి మొదలగు సంస్థానములందలి రైతులకుమాత్రమే యిది పుట్టినదని తలంపవక్కరలేదు.

(ఒక విలేఖరి.)

—(o)—

పశువుల మేతకును, పచ్చియెరువునకును పెంచదగిన జాతుల విత్తులను పండించుట.

చాల సంవత్సరములనుండి వ్యవసాయ శాఖవారు గోదావరి, విశాఖపట్నం, గంజాం జిల్లాల రైతులకు పచ్చియెరువు సస్యములను, పశువుల మేత సస్యములను పెంచవలసినదని సలహా నిచ్చుచున్నారు. గోదావరి జిల్లాలో పెద్దంతచేలు కోయుటకుముందు వానిపై జనుము చల్లి పిమ్మట రెండు నెలలకు దీని కోయుట ఆచారముగలదు- వేసవి తరిపంటలేనిచోట్ల కొన్నిచోట్ల నీలమును కోసినవెంటనే మళ్లకు తడిపెట్టి, అందువలన బయలుదేరు జనపమొలకలను మరుసటి జూలై నెలలో పాలవారికెరువుగా నుపయోగించుటగలదు. పశువులమేతను పెంచుట రైతులందరికిని ముఖ్యకర్తవ్యము. వ్యవసాయాభివృద్ధి ముఖ్యముగ సీవస్థితి పైననే ఆధారపడియున్నది. బాగుగ మేపబడుచున్న పశువులున్న గాని నేలకు సరియైన దుక్కి గాని, ఎరువుగాని లభింపదు- ఇవి లేనియెడల పంటలు నిరసముగనుండును. కావున గోదావరి జిల్లాలోను, ఉత్తర సర్కారులలోని యితరజిల్లాలలోని పశువుల మేతకొరకు సస్యములను పెంచుట విరివిగ జరుగవలసియున్నది. ఇదివరకున్న పచ్చియెరువు సస్యములను కూడ విరివిగ సైరు చేయవలసియున్నది.

2. రైతులకు పచ్చియెరువు సస్యములను సైరు చేయుమని సలహా యిచ్చినప్పుడు, విత్తులను దొరకలేదని కొందరని, విత్తనములు చాలవేయని కొందరును, అందురు. సాహుకార్ల విత్తులను కొని చేయుటవలనకూడ పనికిమాలిన విత్తనము దొరుకుటగలదు, అనవి విత్తనములకు ధర హెచ్చుటకు కొంత కారణములుగలవు. మొదటిది: విత్తులకొరకు ఈ సస్యము పెంచు విస్తీర్ణము చాల తక్కువగనుండును. రెండవది: దీనిపంట వానకాలమున వచ్చుట- గోదావరి జిల్లాలోని అట్లందు తొలకాలంలో జూలై జూలై నెలలో విత్తులు చల్లుదురు, ఇది వర్షకాలము ముగియుటకు ముందే కోతకువచ్చును- గోదావరి జిల్లాకు విత్తుల సప్లయిచేయు విశాఖపట్టణపు జిల్లాయందలి కొన్ని తాలూకాలలో నిట్లుగాక విత్తులు మొదటి నేలలో అక్టోబరు నవంబరు నెలలలో చల్లుదురు- ఇది కాని కోతకు వచ్చునప్పటికి వర్షములు పడు- వర్షము తేలియుటచే పంటరక్కుండును- గింజ హెచ్చుగ నుండుటచే ధర హెచ్చగును- జనుము వర్షకాలము ఆఖరిపిమ్మట కోతకువచ్చునట్లు చల్లుటయు, హెచ్చు విస్తీర్ణము చల్లుటయు, కల్తీ కాకుండ విత్తులను రైతులకు లభింపజేయుటయు, తగ్గించుట ఉపాయములు-

3. వ్యవసాయ శాఖవారు. కొన్ని ప్రత్యేకస్థలములందలి రైతులను కంట్రాక్టు పద్ధతిని జనపవిత్తులను పండించునట్లు ప్రోత్సహించుచున్నారు- విత్తులకు వాడించిన గారంటీయునగాని చుట్టుపట్ల గారియున్న అందుగాని అమ్మకముపోని విత్తులన్నటిని వ్యవసాయశాఖవారు కొనివేయుటకు పూచీపడుదురు. విత్తనపుపంటను ప్రోత్సహించుటకే వారట్లు చేయుచున్నారు- కొల్లిసుమున విత్తనముల సమ్మకపుని ప్రయిచేటు వర్తకులకు పదర్శించురు- ఈ విషయమయి యింకను తెలిసికొనగోరువారు సమీపమున నుండు వ్యవసాయప్రచారక సవుబ్డివిజను కోనగలరు- అయినను, పశువులు మేతకుగాని, పచ్చియెరువునకుగాని పనిచ్చు సస్యముల విత్తనములను పండించదగువారి యుపయోగమునిమిత్తము కొన్ని వివరములిందు తెల్పబడును-

జనుము.

4. ఇది పశువుల మేతకొరకు విస్తారముగ పెంచబడు సస్యము. ఈవిత్తులు గోదావరి, విశాఖపట్నం, గంజాం జిల్లాలు మూడింటిలోను, రామచంద్రపురము ముఖ్యమైనకేంద్రము. ఇపటికి విత్తులు గుంటూరు, విశాఖపట్నం జిల్లాలనుండివచ్చును. ఇంకను విశాఖపట్నం జిల్లా విత్తులను రైతులు శ్రేష్టముగ పెంచుచున్నారు. ఇటీవల గుంటూరు జిల్లాలనుండికూడ మంచి విత్తనములు వచ్చుచున్నవి. దీనిని చల్లి పెంచినపైరు బాగుగనే ఎదుగుచున్నది. కాని వర్తకులు విత్తులను కల్తీచేయుటచే ఎల్లప్పుడును మంచి విత్తులు దొరుకుటలేదు. కల్తీ రెండువిధములుగ జరుగుచున్నది. పాతవిత్తులను క్రొత్తవిత్తులతో కలుపుట యొకటి. విత్తులను పండించు రైతులు రెండుమూడు రకముల పంటలుకలిపి కోసి సైరుచేయుట యొకటి.

5. జనుములలో పెద్దజనుము చినపజనము అని రెండు ముఖ్య రకములు గలవు- చిన్నజనుము గోదావరి జిల్లాలోను, విశాఖపట్నం జిల్లాలో కొన్నిచోట్ల సాగుచేయబడుచున్నది- పెద్దజనుము గంజాంజిల్లా విస్తారముగ సాగుచేయబడుచున్నది. పెద్దజనుము త్వరలో కాపుకు వచ్చును చిన్నజనుముకంటె ఎదుగక ఎదుగును- పెద్దజనుము సారవంతమగు పెంచబడుచున్నది- కాని దీనిని పెద్దవరి పొలముల [illegible] మేతకు చల్లవచ్చును- జూలైలో చల్లినయెడల సెప్టెంబరు ప్రారంభమున (అనగా విత్తిన 2½ నెలకు) సిద్ధమగును. చిన్నజనుము విత్తిన [illegible] గాని కోతకురాదు. ఇతర పంటలవలెనే యి ముకు చల్లుట అలవాటుయినయెడల దాని [illegible] పురిచేయును. త్వరలో ఫలించును- పైనిచెప్పి నుంకేములు కాకవాని రెంటికిని మధ్యగాలమను రకములుకూడ గలవు.

6. గోదావరిజిల్లా అట్లాము తాలూ[illegible] కానుము మే, జూలై నెలలలో చల్లబడును ప్రత్తితో గాని కందితోగాని కలిపి చల్లి[illegible] కాని ప్రత్యేకముగ చల్లుట యగును. 3 [illegible] విత్తులు లభించును. ఈ కాలమున జల్లినపు[illegible] కాలమధ్యమున కోతకువచ్చుటచే వర్షములు[illegible] చెడును, మరియు, యీ పంట ఎకరమునకు [illegible] బస్తాల గింజలకంటె ఎక్కువగ రాదు. [illegible] పంటలో వింతకంటె తక్కువగనగును. ఇట్లు తొలకరిలోనేగాక కొన్ని పల్లపు [illegible]లలో నవంబరులోకూడ కొంతవరకు చల్లబడు[illegible] కాని యిట్లు చల్లిన విస్తీర్ణము తొలకరిలో[illegible] తక్కువ- పంటకూడ వెట్టిభూములలో [illegible] వారమయి నుండదు- కొన్నిచోట్ల, చేలగట్లని మొక్కలను పెంచి విత్తులను దీయుచున్నా[illegible] వాటుకాగానే విత్తులను గట్లపై వేయుదురు.

7. విశాఖపట్నం జిల్లాలోకూడ జ[illegible] ముదుకోగ చల్లుటగలదు. కాని యిట్లు చల్లినచో నా జిల్లాలో వర్షము హెచ్చుగ గురియుట[illegible] నెలలు గోదావరి అట్లందు ప్రదేశములకంటె వంతముల కట్టవలెను పైరు హెచ్చుగ [illegible] పూత తక్కువగ నుండుటగలదు- కావున [illegible] ఆగస్టు నెలవరకు ఆగి అప్పుడు ప్రత్యేకము[illegible] చోడితోగాని చల్లుదురు- జూలై నెల [illegible] వంబరువరకు జనుము సెప్టెంబరులోనే చల్ల[illegible] కాని వర్షములు వెనుకబట్టినపిమ్మట కోత[illegible] వట్లు అలస్యముగ జల్లినపైరే శ్రేష్టముగ[illegible] కాని నర్సకాలము [torn] ను సాగుచే[illegible] సామాన్యముగ [torn] వానికిట్లు గొంగ[torn] ముకు గలగించును- ఈపురుగులు ఒక చిన్న పురుగు మొక్క డింభములు. బూడిదరం[illegible] చిన్న చిన్న యెర్రని మొక్కలుగల రెక్కలలో వీ దీపపుపురుగు జనపమొక్కలపై అనేక గ్రుడ్లను పెట్టును- ఈ గ్రుడ్లు పొదిగి గొంగళి[illegible]లగును. ఇవి ఆకులను తినివేయును- ఈ దీపపు[illegible]గులు తొలకరిలో స్వల్పముగ మాత్రమే కనబ[illegible] నవంబరు, డిసెంబరులనాటికి వృద్ధియై [illegible] గా నెగయును. కాని వీటి సంఖ్యకాలమానప్రతి కొన్ని సంవత్సరములందు తగ్గ[illegible]ను- మరికొన్నిటియందు హెచ్చు[illegible]

దీనికొరకు [illegible]!!

ఉప్పు సత్యాగ్రహము

మైపాడులో 11-4-30 శుక్రవారము మొదలు అరెస్టులు చేయలేదు.

మైపాడులో ఉప్పు చేసిన వాలంటీర్ల పేర్లు

—:0:—

11-4-1930.

పేరు.	గ్రామం
...రెడ్డి	బుచ్చిరెడ్డిపాళెం.
...రాఘవయ్య	పల్లిపాడు.
[illegible]	రేబల
...శంకర	నా[illegible]పేట.
...బలరామిరెడ్డి	మైపాడు..
...సుబ్బారెడ్డి	అల్లూరు.

12-4-1930

...రామకృష్ణారెడ్డి	అల్లూరు.
...వెంకటసుబ్బయ్య	,,
...రెడ్డి ...రెడ్డి	బుచ్చిరెడ్డిపాళెం.
[illegible]	,,
...వెంకటశేషయ్య	నావూరు

13-4-1930 నావూరు

...సుబ్బరామిరెడ్డి	బుచ్చిరెడ్డిపాళెం
...రఘురెడ్డి	,,
[illegible]	[illegible]
...రెడ్డి [illegible]	[illegible]
...నారాయణయ్య	[illegible]
...వెంకరెడ్డి	ఎల్లాయపాళెం
...సుందరరామయ్య	రాజుపాళెం.
...బలరామయ్య	,,
...శేషారెడ్డి	శేగుంటపాడు.
...వెంకయ్య	నావూరు:
...సుబ్రహ్మణ్యం	[illegible]
...వెంకరెడ్డి	[illegible]
[illegible]	బుచ్చి
[illegible]	,,
...రామయ్య	[illegible]
...య్య	బుచ్చిరెడ్డిపాళెం
...వెంకరెడ్డి	మైపాడు
...సుబ్బరామిరెడ్డి (జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి)	కొవూరు-
...రెడ్డి	[illegible]
...శేషారెడ్డి	ఎల్లాయపాళెం
...రెడ్డి	,,
...రెడ్డి	మైపాడు.

వేలంపాటదార్లు


పాటపాడినవారి పేరు	రూపాయలు
(11-4-30 మైపాడు)	
[illegible]పోలు సుబ్బయ్య	11
[illegible]పోలు వెంకటరెడ్డి	8
...టూరు లక్ష్మారెడ్డి	11
...రామిరెడ్డిగారు (12-4-30)	
(...వేలం చేశారు)	55
...పోలు వెంకటరెడ్డి	21
...పర్వారెడ్డి	20
కొప్పోలు హనుమాయమ్మ	5
మేకతూరు సీతారామిరెడ్డి	9
అల్లంపాటి రమణారెడ్డి (అల్లూరు)	30
యరబోలు రామిరెడ్డి	30
చీకిరెడ్డి శంకరరెడ్డి	20
నూకల వెంకట్రామయ్య	11
కంకిపాటి వెంకటసుబ్బయ్య	15
చండ్రపాటి శేషగిరిస్వామి	4
నెల్లిపల్లి బలరామిరెడ్డి	4
ఇందుపూరు ఆదిరెడ్డి	1
అల్లూరు సీతారాంసింగ్	0-8-0
నలగట్ల ఆదిరెడ్డి	5
గొట్టిముక్కల సుబ్బయ్య	1-8-0
(13-4-30)	
తిక్కవరపు ఆదెమ్మ	22
మేకతూరు కనకమ్మ	50
నావూరు సుబ్బమ్మ	35
తిక్కవరపు శ్యామలమ్మ	10
,,	15
వేమిరెడ్డి శేషమ్మ	25
నావూరు వెంకమ్మ	5
వర్ధిరెడ్డి ఆదెమ్మ	28
వేణుంబాక కోదండరామిరెడ్డి	11
రామిరెడ్డి శేషమ్మ	10
కోట వేణుగోపాలరెడ్డి	10
వేమిరెడ్డి పిచ్చమ్మ	5
పచ్చిపల్లి నారయ్య	2
తుంగా సుందరరామయ్య	2
దేవరపల్లి వెంకటసుబ్బయ్య	4
[illegible] సుబ్బమ్మ	1
తిక్కవరపు కనకమ్మ	1
మాచర్ల శేషమ్మ	1
పోలిశెట్టి శ్రీరాములుశెట్టి	0-8-8

...4-30 తారీఖు [illegible] దేశభక్తుడు రు 32 తెల్లాల పట్టాభిరామిరెడ్డిని 40 కనుపర్తి నారాయణయ్య రు 8 చతుర్వేదుల రామచంద్రయ్య ... మొత్తం రు 650 రూపాయలకు ఉప్పును వేలములో అమ్మిరి. 15 వ తేదీ మంగళవారం 50 మంది సత్యాగ్రహులు ...దారుడు.

ఓరుగంటి వెంకటసుబ్బయ్య. సేనానాయకుడు.

—(:o:)—





ఆది ఆంధ్ర ఉద్ధరణ సంఘము' నెల్లూరు.

—o—

ఈ సంఘమువారి 192[illegible] [illegible] రపు కార్యనివేదిక మా [illegible]. ఈ సంఘముచేయు కార్యములు రెండు విధములని దెలుపబడినది. ఒకటి ఆదిఆంధ్రుల విద్యాభివృద్ధి, రెండు ఆదిఆంధ్రులకు భూమి దరఖాస్తులు, బావులు దొంకలు యిప్పించుట, పనులు కల్పించుట వారికి రయితులకు కలుగు తకరార్లను రాజీచేయుట మొదలగునవి ఇప్పటికి 31 బాలురను చదివించిరి. ధనాభావముచే హాస్టలు నిలిపివేయబడినది. ఉపాధ్యాయుడు గ్రామము విడిచిపెట్టినందువల్ల ఒక పాఠశాల నిలిచిపోయినది. వీరిచే స్థాపింపబడిన తూనాది పేటను కావలి డిప్టీకలెక్టరుగారు దర్శించి 'అమూల్యమైన' సలహాల నొసంగిరి. దీని తరపున మైపాడు కూర్చీనమ్మ, పొట్లపూడి ఆదిఆంధ్రుల కట్టుబాటు జయప్రదముగ జరిగినది. నెల్లూరు తాలూకా డిప్యూటీ కలెక్టరువారు (గల్ గారు పొట్లపూడి గ్రామమున ఏకమత్యము కలుగజేసినియు వారి సానుభూతిని పేదలు మరువజాలరనియు నివేదిక తెలుపుచున్నది.

ఈ నివేదికవలన రెండు విషయములు స్పష్టమగుచున్నవి. మొదటిది సర్కారువారు నిమ్నజాతుల కొరకు చేయుచున్న పనినే ఈ సంఘమువారు చేయుచున్నారనియు అందుకై సర్కారు నౌకర్లు వీరికి [illegible] సాయపడుచున్నారనియు, రెండవది [illegible] రయితులకును ఆదిఆంధ్రులకును గల స్పర్థలు తగ్గించుటకు యత్నించుచున్నామని చెప్పుచున్నారు. అంగా సర్కారుద్యోగస్థుల అనుగ్రహముసంపాదించుట బలవంతులయిన రైతుల సణగ ద్రొక్క ప్రయత్నించుట.

అవలంబించు పద్ధతులలోకూడ వీరు సర్కారువారికి తీసిపోవుటలేదు, తాము ఉన్నతస్థానముననే కూర్చుండి తమదయను సానుభూతిని ఆదిఆంధ్రులపైన వెదజల్లుచున్నారు. వారితో కలసిమెలసి తిరిగి వారి కష్టసుఖముల గుర్తెరిగి వాటినినివారించు ప్రయత్నములేదు. సంఘసంస్కరణమునకు విముఖులగు వీరి [illegible] పద్ధతులు సర్కారువారికి యేమియు నచ్చగని అమాయకులగు ఆదిఆంధ్రులకును కొంతకాలము వరకు రుచించునేమోగాని ఆత్మగౌరవముగలవారి కెవ్వరికిని తృప్తికలుగ చేయజాలవు. ఆచరణమునందు (సిద్ధాంతమునందు గాని) బ్రాహ్మణేతరులతో సయితము సమానత్వము నంగీకరింపని అధ్యక్ష కార్యదర్శులుగల యీ సంఘము ఆది ఆంధ్రుల ఉద్ధరణమున కెట్లు తోడ్పడగలదో తెలియరాకున్నది.

రాజకీయావేశములో సర్వస్వమును త్యజించి ఉప్పు సత్యాగ్రహము చేయుచున్న బ్రాహ్మణేతర వాలంటీర్లు బ్రాహ్మణ వాలంటీర్ల ప్రత్యేక సౌకర్యములతోటి ప్రత్యేక పంక్తి భోజనమును సహించిన సహింతురుగాక సామాన్యజనులకు మాత్రము [illegible] సంతోషము [illegible] గను కలిగింపకయే చేయుచున్నది. ఆది ఆంధ్ర ఉద్ధరణమునకు అందర [illegible] సంకోచమన్నారు. [illegible] పోయినను యితరులను నష్టపుంచి [illegible] దను. కాని యీ వైదికులు తమ [illegible] ఆదిఆంధ్రులకును వైరుధ్యము చేయు మాచుటకూడనిది. తమ [illegible] గాని నష్టముగాని లేదని దేశము [illegible] మూకలిగించుట తమ భూముల యితరులను కిస్తు చెల్లి చనలవని [illegible] ల్లంఘనమునకు పురికొల్పుట వం [illegible] లనాపాన కార్యము (గావుం ఈ సం [illegible] నిర్వాహకులకు మా మనవి [illegible] అయ్యా తాముచేసే పనినే సర్కా [illegible] చేస్తున్నారు. అట్టిపనినే వా [illegible] తో మాత్రమేమీరు చేయు [illegible] సౌజన్య మెక్కువగా నుండబోదు [illegible] మీరు వైదికాచారముల వదలజా [illegible] ఈ లోకోద్ధరణ కార్యమును కొం [illegible] మించుకొనుటమంచిది అని సం [illegible] సమానత్వము నివ్వకయే మీరు [illegible] చునొట్లైన కర్తవ్యలు లేవంత [illegible] ఫలము నశించబోదు. [illegible] నీతి నుపదేశించుటకుయుండు నీవు పాటయు ప్రయత్నించుము.

'నేను అధికుడను' అను గర్వ [illegible] ర్జించి నీవు ఉద్ధరింప జూచువారి సత్వము నంగీకరించి అవల [illegible] ఏవు రయితుల సానుభూతి సంపా [illegible] అప్పుడు నీ యుద్యమము జయ [illegible] కాగలదు. లోకమునకు మా [illegible] నుండగలదు.

—o—

ఆంధ్రపత్రికకు నెల్లూరు [illegible] చల్లిచేసిమ' అని కొందరుచెప్పగా [illegible] టిమి. యిప్పటికి జాని [illegible] స్పష్టమైనది. ఉప్పుసత్యాగ్ర [illegible] యము పత్రికలు పంపుపి [illegible] గా ఆంధ్రపత్రికయందు ప్ర [illegible] టచే యిచటి పరిస్థితులు [illegible]

No. M. 2580



సంవత్సరమునకు 4-0-0 లు



నెల్లూరు జిల్లా జమీందారీ రైతు సంఘపక్షమున

ప్రతి ఆదివారము ప్రకటింపబడును.

సంపుటము ౧ | 13-4-30 | నెల్లూరు | సంచిక ౬



...లుఁడు.

...ఒరుగుచున్న,
రాజకీయసంక్షోభంబు రగులుచున్న,
విప్లవంబులు దేశంబు వీగుచున్నఁ,
కృషికిఁ ద్యోతకము కర్షకా, క్షేమగలుగు.

నవ్యపాశ్చాత్యసభ్యత నాగరకత
యెల్లెలందునఁ బ్రవృత్తరూపముఁ దాల్చి
కాల సమ్మానితములైన గ్రామపద్ధ
తులను విముఖత్వమునఁ గొంచెగలుగఁజేసె.

పంచాయతీ సభాభవనంబులొచ్చ
కొట్టంబులో కమూలలఁ గూలిపోవ
పెద్దబాలులఁ జెప్పు విజ్ఞానధుర్యులు
...రి,



రైతుల సహకార మహాసభము

—:o:—

గంజాం జమీందారీ రైతుల నిర్ణయము.

బీహార్ ఒరిస్సా రాష్ట్రముల శాసనసభ్యులు శ్రీయుత గోదావరీశ మిశ్రాగారి యధ్యక్షతక్రింద ఫిబ్రవరి 15 వ తేదీన మీరానగరమున, గంజాము జిల్లా జమీందారీ రైతులు సమావేశమయి జమీందారీ రైతుసంఘములు బలముగ శాశ్వతముగా స్థాపింపబడ వలయునని నిర్ణయించిరి. సభకు పర్లాకిమిడి ధారాకోట, చికాటి మున్నగు ప్రదేశములనుండి ప్రతినిధులు సభకు హాజరైరి. సభ జయప్రదముగ సాగినది.

సంఘావసరము.

శ్రీ రఘునాథ మహాంతిగారు ఆహ్వాన సంఘముతరపున సభికుల నాహ్వానించుచు తామందరమును యిట సమావేశమగుట రైతుల కగత్యముగల హక్కులను ప్రకటించుటకును, తాము జమీందారులకు అపారముగ చెల్లింపవలసి వచ్చుచున్న పన్నుల తీవ్రతనుగురించి కొన్ని నిర్ణయములను గావించుకొనుటకు ప్రధానకారణములుగ చేకొనిరి. రాష్ట్రములో మరియే యితర ప్రాంతములందును లేనంత మంది జమీందారులు గంజాముజిల్లాయందున్నారు. శాసనసభ్యులు విశ్వనాథదాసు మహాంతిగారి సహాయమున గుంటూరు, నెల్లూరు, కృష్ణా, గోదావరి, విశాఖపట్నం జిల్లాల జమీందారీ రైతులందరు స[illegible]నములు నెలకొల్పి పాటుపడుచున్నారు. అట్టి సమయమున గంజాంజిల్లా జమీందారీ రయితులు యింతవరకును వినియోగపరచుకొన కుండుట శోచనీయము; ఉత్సాహ పూరితులగు దాసుగారు గంజాంజిల్లా జమీందారీ రైతుల విషయమునకూడ శ్రద్ధవహించి పాటుపడియెదరు. గోదావరీ మిశ్రా గారియొక్క సహాయముకూడ లభించినందువలన జమీందారీ రయితులెంతయు ఆనంద పడవలసి[illegible]చున్నారని రఘునాథ దాసుగారు తెలిపిరి.

అనంతరము అధ్యక్షస్థానము నలంకరించ వలసినదిగ శ్రీ దాసుగారు పండిత మిశ్రాగారిని కోరిరి. కరతాళధ్వనుల మధ్య మిశ్రాగారు అధ్యక్షస్థాన మలంకరించిరి.

పిమ్మట అధ్యక్షులు తమ యుపన్యాస సందర్భమున గంజాంజిల్లా రయితులు గతపదివర్షములయందును చూపియుండిన యుత్సాహ మెంతయో సంస్తవనీయమైనదని యుత్సాహమెంత[illegible] నీయమైనదనియు భూసాం[illegible] ని·

పథము నేభూస్వామి రయితునకు చూపుచున్నారు, జమీందారులు పెట్టుకట్టములనుండి రయితులు తప్పించుకొనవలయునన్న జమీందారీ రయితుల సంఘీభావమునకు మూలకారణముగాగల సంఘము నొకదాని నెలకొల్పి తద్వారా పాటుపడవలయును. అనంతరము కొన్ని తీర్మానములు గావించుటయో, ఆవియు గాక శాస్త్రనియమముల ననుసరించి మినహాయింపబడవలసిన 48 రకముల చెట్లను అధికారములను గుర్తించునాటికి చెందకయున్నచో ఆ ఛాయా భూముల ననుభవించుటవలన యేటువంటి లాభముగాని యుండదు. అందువలన యీ విషయములందు అవసరమగు మార్పులు జరుగవలసియున్నదని యీసభవారు తీర్మానించుచున్నారు.

గంజాము జమీందారీరయితుసంఘమును ఆంధ్ర రాష్ట్ర జమీందారీరయితుమహాసభ శాఖగా చేయవలసినదనియు, జిల్లాసంఘ స్టాండింగ్ కమిటీవారు నిర్ణయించిన నియమములు పాటింపబడవలయుననియు, క్రమముననుసరించి యీగంజాంజిల్లా జమీందారీ రయితుసంఘము రిజస్టరు గావింపబడవలయుననియు యీసభవారు తీర్మానించుచున్నారు.

ఎస్టేట్ ల్యాండ్ ఆక్టు సందర్భముగ మార్పులను గావించుటకు తోడ్పడెదమని మాటయిచ్చిననే గాని రానున్న జనరల్ ఎలక్షనుకు పోటీచేయు యే యభ్యర్థికిగాని జమీందారగాని ఓటుయియ్య కూడదని యీసభవారు తీర్మానించుచున్నారు.

భూమిసంబంధమగు హక్కు మన్నవాటి రికార్డులు ప్రస్తుతమునకువలె జమీందారుల కార్యాలయములందుంచక సెటిల్మెంటు కార్యాలయములోగాని లేక డిప్యూటీ కార్యాలయములోగాని యుంచవలసినదిగ యీసభవారు తీర్మానించుచున్నారు.

ప్రతిగ్రామమును జమీందారునకు చెల్లించు మొత్తము పన్నుమీద నూటికి 3 రూపాయలవంతున సంఘకార్యము నకై సాగించుటకుగాను స్టాండింగ్ కమిటీ నిర్ణయానుసారము చెల్లించవలసినదిగ యీసభవారు తీర్మానించుచున్నారు.

ధారకోట ఫణి గాహిగారు అధ్యక్షులుగను, శ్రీయుతులు విశ్వనాథ మహాంతి గారు (ఎం.ఎల్.సి) నారాయణపండాగార్లు కార్యదర్శులుగను నియమింపబడిరి. వీరు [illegible] చేర్పబడిరి. అనంత[illegible] నిర్వాహ[illegible]

నెల్లూరు రోడ్డు

—o—

నెల్లూరు మునిసిపాలిటీ వా[illegible] నింగ చేయనున్న కంట్రాక్టు పద్దునుండి బాడ[illegible] కటూరి హాస్పిటలుదాకా వీధి [illegible] తీర్మానించినట్లు తెలిసినది. ఇది దీర్ఘ[illegible]ముగా యుండే యీ పెద్ద పట్టణమునకు [illegible] వసరులు యెంత ముఖ్యమని చేసిన [illegible] దనియు శ్రేయస్కరమనియు యెల్లవారును తలపగలరు. హాస్పిటలు [illegible] యేర్పడినవి భాగములు అనగా కోట అ[illegible] నియు విభాగము లేర్పడియుండి ఆ[illegible] ప్రయోజనము లుండిన కాలములో కోట [illegible] కంటె యుండుట యుక్తముగాక వీధుల సంఖ్యకూ మితముగా వుండెను. కోటలన్నియు [illegible] కంటకములు నేల చదునై సాగుబడి భూ[illegible] క్రిందమారునందు నీకాలమున వైద్యశాల [illegible] యేలేదు జన సంఖ్య యొక్క [illegible] యిప్పటి నాగరికత ననుసరించి, తీవ్రగా[illegible] మోటార్లు, బస్సులు మొదలగునవి యొక్క కొలకని రాకపోకలకు యెన్నెన్నో [illegible] యుండిన అంతా మంచిదిగదా? వైద్యశాల వీధితోపాటు యిం[illegible] ఒకటి రెండు యింత యొక్కువ అక్కరలేనివి అంకోకటి, [illegible]ముగా అనారి వీధిని వెడల్పు చేయువలె[illegible] ప్రస్తావము జరుగుచుండినది. వెడల్పు చే[illegible]యవలసిన అక్రిమణాన్ని వ్యయము (cost of A quisit[illegible] అత్యధిక మగునని దీని నిర్వహింప బూను[illegible] కోమనున్నది యిప్పుడు కంట్రాక్టు కా[illegible] నవున్నది గనుక యెటువంటియిబ్బంది కష్టపడి [illegible] వీధిని యీ కొత్తవీధిలో కలుపు ఆలోచన నను చేయుచున్నారు. అవారి వీధివాల[illegible] వృత్తిగ దక్షిణముగా నడిచి ప్రస్తుతము సుబ్బరామయ్య గారి హాస్పిటల యొగదు [illegible] వద్దనుండి రిటాలున పశ్చిమము తిరుగుచున్నది [illegible] బొజ్జమ్మగారి యిల్లు పాటున[illegible] అంతయు అయిత [illegible]గా [illegible] మెనుట, బండ్లు వచ్చుటెనో ప్రమాదము[illegible] [illegible]నారు. యీదస్థితి [illegible]ముగా [illegible] [illegible] చేయుటయే [illegible] [illegible] అహారివీధి [illegible]

...తెలియుట కవకాశము లేకున్నది. ...పత్రికాధికారులు యిక మీదనైన ...చేసిన విషయము నంతయు పత్రిక ...తమ పైగల నింద బాపుకొనెదరని ...నము. విలేఖరుల కొరకు మనవి. ...వాలంటీర్లుగా చేరినవారిలో (ద్రవ్య ...లగువారి పేర్లను మాత్రమే పత్రిక ...పంపుట ఉచితముకాదు, జరిగిన ...యమును జరిగినట్లు తెలియజేయవలసిన ...త మీపైగలదు.

—(:o:)—

...గారు డిష్ట్రిక్టు మున్సపు కోర్టులో.

...లు 1930 సం॥ కె 120 రు.

... ప్రతివాది

...రసారెడ్డి వగైరాలు నయ్యదు

అబ్దుల్ ఖాదరు సాహెబు

ప్రతివాదికి తెలియజేయడం యేమ ...వారు బత్తుల నరసారెడ్డి కంపెనీ ...రటికి 27–1–1924 దిన వాసి ...యుండు ప్రానోటును బట్టి ...0-0 లు రాబట్టుకొనటకు గాను ...బర్ను మీమీద దావలు దాఖలా ...మున గురునోటీసునిమిత్తము 17-4-30 ...దావేశి వున్నారు మీ ఆక్షేపణ ...యడల వాయిదా నాటికి కోర్టుకు ...తెలుపుకోవలయును లేనియడల ...పరోక్షమున డిక్రీ పొందబడును ...లుసుకు నేది.

...ishniah,

వెంకటగిరిలో సారాయిడిపో 12 సం॥లనుండి అమ్ముతూవుండిన రత్నంఅనే యువకుడు అది చాలించుకొని శాంతి సైనికుడుగా చేరబోవుచున్నాడు.

—(o)—

యల్లయపాళెం నుండి శాంతిసైనికులు యిప్పుడు 12 మంది మాత్రము చేరియున్నారు. వీరు అరెస్టు అయినయడల ఆ 12 మందికి తగ్గకుండా గ్రామస్థులు పంపునట్లు ఏర్పాటు చేసుకున్నారట.

—(o)—

పార్లపల్లి నుండి 1 మాత్రం చేరారు, శేషమెల్లుంట చాలామంది చేరగలరనియు ఉద్యమానికి ధన సహాయం శక్తికొలది చేస్తారనియు తెలియుచున్నది. 11 తేది మైపాడుకు ఆ గ్రామస్థులు పంచగులతో సహావచ్చియున్నారు.

—(o)—

ఇప్పటికి 120 మంది మాత్రము శాంతిసైనికులు చేరియున్నారు, తక్కిన వారు సన్నాహపడుచున్నారు.

—(o)—

ఆదివెలమ సంఘ[...] నుండి యిప్పటికి యిద్దరు మాత్రం [...]సేనలో చేరిరి.

—(o)—

ఇప్పటికి చేరిన [...] మందిలో ... చాలా భాగము రెడ్లె...

సత్యాగ్రహం మైపాడు నుండి మార్చెదరని తెలియుచున్నది.

—(o)—

విదేశవస్త్ర బహిష్కారము.

దేశమందంతటను విదేశవస్త్ర బహిష్కార ప్రచారము మిక్కిలి తీవ్రముగా జరుగుచున్నది. పండిత మదనమోహన మాలవ్యాగారు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, కరాచి, లాహోరులలో నుండెడి పెద్ద వర్తకులను సమీపించి, ప్రబోధము గావించుచున్నారు. ప్రస్తుతము కొంత కాలము వరకు విదేశ వస్త్రములను, వస్తువులను దిగుమతి చేయకుండుటకు అంగీకరించిరి. స్వదేశ వస్త్రధారణము గూర్చి ప్రోత్సాహించుచున్నారు.

బీహారు — భగల్పూరు.

మూడు నెలలవరకు విదేశవస్త్రములను దిగుమతి చేయకూడదని భగల్పూరు బట్టల వర్తకుల సంఘమువారు తీర్మానించుకొనిరి. బీహారులో వస్త్రముల వ్యాపా[...]మున భగల్పూరు ప్రధాననగరము.

జంబుసార్.

జెంబుసార్ వర్తక సంఘమువారు ఇక నాలుగు మాసముల వరకు విదేశ వస్త్రముల దిగుమతి నిలుపుటకు తీర్మానించిరి. వారినాయకులు చంబూలాల్ లకామ్‌గారిని అరెస్టుచేసినందుకు అభినందించిరి.

...కుల వాగ్దానము.

నెల్లూరు సత్యాగ్రహం

—:o:—

13—4—1930 తేదీన మైపాడులో 23 వాలంటీర్లు సత్యాగ్రహ మొనర్చిరి. వారికి నాయకుడు శ్రీ బేబూరు సుబ్బరామి రెడ్డిగారు సుమారు 4000 మంది ప్రేక్షకులు చుట్టుప్రక్క గ్రామాలనుండివచ్చిరి. అందు స్త్రీలు 200 మంది. శాంతిసైనికులు కడవలతో ఉప్పునీళ్లు సముద్రమునుంచితెచ్చి కాచిరి. తయారు కాబడినఉప్పును స్త్రీలుఅధికోత్సాహముతో వెలంపాటలుబెట్టి రు 250 ల వరకు శ్రీ గాంధిఉప్పునుగొనిరి,

ఇంతవరకు 120 మంది వాలంటీర్లు చేరిరి. ఇందు 3 స్త్రీలు. 4 మునల్మానులు బుచ్చిరెడ్డిపాలెము, ఎల్లయపాలెము నుండి విశేషముగ వాలంటీర్లు వచ్చుచున్నారు. ఇంతవరకు నెల్లూరు, అల్లూరు, మైపాడులో రూ 650 ల వరకు ఉప్పు అమ్మబడినది, శాంతిసేనా నాయకుడగు శ్రీ ఓరుగంటి వేంకటసుబ్బయ్యగారు వివిధ గ్రామములకు, ప్రచారకులపంపుచున్నారు. మైపాడు వాస్తవ్యులగు శ్రీ దువ్వూరు బలరామిరెడ్డిగారు వారి ప్రజారంజకత వలన గల విచిత్రమైన పలుకుబడినుపయోగించి యావత్తు ఏర్పాటువసతులను కలిగించుచున్నారు.

11 వ తేది 6 గురు 12-వ తేది 5 గురు 13-వ తేది 23 గురు సత్యాగ్రహమున చేరిరి. 14-వ తేది విరామము[...] 50 మంది సత్యాగ్రహ[...]

వారు రివిన్యూ యిన్స్పెక్టరుతో గాంధిగారిని అరెస్టుచేసితే తాను రాజీనామా యిచ్చెదనని చెప్పినాడను కారణముచూపి డిప్టీకలెక్టరు సస్పెండు చేసినారు.

—:o:—

నెల్లూరు సత్యాగ్రహము.

—(o)—

12—3—30 తేది కార్యక్రమం

———

ఉదయము శ్రీయుతులు ఓరుగంటి వేంకటసుబ్బయ్యగారి నాయకత్వమున సత్యాగ్రహ దళము గ్రామోత్సవము తరువాత 7 ఘంటలకు పైన ఈక్రింది సత్యాగ్రహులను శ్రీ వెంకటసుబ్బయ్యగారు నడిపిరి.

సత్యాగ్రహ దళమంతయును బకింగుహాము కాలువ ఈవల ఆపివేయబడి నేడు సత్యాగ్రహము చేయదలచిన 5 మందిన్ని, ఇతరులును పడవలమీద సముద్రమునకు వెడలిరి. ముందుగా నీజట్టుపై నొక్కరు సముద్రోదకమును ప్రోక్షించిరి. వెంటనే జట్టు సముద్రునకు నమస్కరించి తమ తమ పసుపుపూసినకుండలతో నుప్పునీటిని నింపించిరి. దేశీ[...] సంకీర్తనల బాడుచు నీటిని గొనిదెచ్చి[...]

పోలీసు [...]బ్ యిన్స్పెక్టరును, 1 డజను కానిస్టేబి[...]లును, సామాన్యగస్తులతో వచ్చిరి.

[...]

గాంధిగారి సత్యాగ్రహము.

—:—

కాంగ్రేసు అధ్యక్షుడు జవహర్లాల్ నెహ్రూ, వారి సతియు, వారి సోదరియు అలహాబాదు ఉప్పుసత్యాగ్రహ ప్రథమ దళములో చేరిరి.

... ...

మహాత్ముడు తమ వాలంటీర్లను వివిధ రాష్ట్రములకు పంపుచున్నారు.

♦ ♦ ♦

నిషేధింపబడిన గ్రంథములనుచదివినందుకు వంగరాష్ట్ర నాయకులగు సేన్ గుప్తగారిని అరెస్టుచేసిరి.

... ...

వంగరాష్ట్రములో ఏకీభ్య కొ[...]కాలము తమన్యత్తులను కట్టిపెట్టుటకు ఆలోచించుచున్నారట.

... ...

వంగరాష్ట్రమున కలికపూరులో సత్యాగ్రహులు ఉప్పు చేయుచుండగా పోలీసులు చుట్టుముట్టి ఆఉప్పును తీసుకొనపోవ ప్రయత్నించ, శాంతి సైనికులు క్రిందబడి కుండలు వగైరాలు వదలలేదు, [...] నగలాటలో ఆచార్య స్తూలసే[...] మణికట్టు తొలగెనట,

* * *

బొంబాయిలో 10 వ తేది 6[...] మంది శాంతిసైనికులు ఉప్పుసత్యాగ్రహ[...] చేసిరి. నీరుతెచ్చి కాంగ్రేసు కార్యా[...]ము మేడమీదపోసి ఎండబెట్టిగూర[...] చేయుచున్నారట.

విల్లెపార్లె సత్యాగ్రహములో స్త్రీలు ఉప్పునమ్ముచు కొనువారివద్దనుండి "ఉప్పు చట్టమును ధిక్కరించెదమనియు శిక్షలకు సిద్ధమనియూ, ఆస్తులు జప్తీచేసిన చేయనిచ్చెదమ"నియు ప్రమాణ పత్రాలు తీసికొనుచున్నారట.

... ...

గాంధిమహాత్ముని నాలుగవ కొమారుడగు దేవదాసుగాంధిగారిపై పీనలుకోడ్డు 13 వ సెక్షను ప్రకారమున్నూ, తక్కిన ...మీద ఉప్పుచట్టముక్రిందను ఢిల్లీలో ...లు పెట్టినారట.

* * *

క్రిస్తోపూగలో 300 యిండ్లలో ...రంగముగానే ఉప్పు చేయుచున్నా...

♦ ♦ ♦

వంగరాష్ట్రమున కళిక పూగలో ...లంటీరులు తయారుచేయు ఉప్పును ...ధీనపెట్టుకొనుటకు కలెక్టరు సిబ్బందితో ...ప్పు ఉప్పును పట్టుకొన ప్రయత్నించిరి. ...లంటీరులు శాంతముగా నిరోధించిరి. ...ద్యోగులు శాంతిసైనికులను కాలువలో ...దోసినందున కొందరికి స్మృతితప్పి పడి...యిరి. పోలీసులు 35 మందిని అరెస్టు...సి మగ్గురునిమాత్రమే తీసుకపోయినా...ు.

... ...

బొంబాయిలో ఉప్పుచేయుచున్న ...గ్రెసు కార్యాలయముపై పోలీసువారు ...రట. ఉప్పుమళ్ళను పాడుజేసి ...లు 5 గురు నిరోధించగా ... కమలాదేవి

"గాంధిగారిని బొంబాయివారు ఆహ్వానించినారట వారు అటువెళ్ళెదరని తెలియుచున్నది.

... ...

విదేశాలలో గాంధిగారి ఉద్యమప్రబోధము.

—(౦)—

అమెరికాలో 2000 దిన పత్రికలు ప్రతిరోజు మనదేశ సత్యాగ్రహాన్ని గూర్చి వార్తలు ప్రకటిస్తున్నారట.

... ...

జపానులోగూడ భారతీయులు సమావేశమై ఉద్యమనానుభూతిని చూపుచున్నారు.

... ...

ఢిల్లీలోపికెటింగు

ఢిల్లీలో విదేశవస్త్రముల తావుల ఎదుట శ్రీమతి ఇందిరావతిగారి నాయకత్వమున నేడు పికెటింగుజరిపిరి.

... ...

భగల్పూరు వర్తకులు 3 నెలలు విదేశీగుడ్డల తెప్పించమని తీర్మానించుట.

... ...

యజమానుల అనుమతిబడసి అటులో ఖర్జూరపు చెట్లనుసరికవేయవలసినదని గాంధిమహాత్ముడు శాసించినాడట. కల్లుగీయకుండ చేయుటకుగాను.

♦ ♦ ♦

తెమినా నాసువారు బొంబాయి ప్రాంతాలనుండి ఉద్యోగాలు మానుకొని ...కునకు తమ స్వస్థలములకు

వరవీరమాత.

బొంబాయి, మరియమ్బీబీ షేకు అహమ్మదు అనునామె తనకొమారుడు సిద్దిక్ అనువాడు ఉప్పు సత్యాగ్రహముచేసి శిక్షపడినప్పుడు ఆతల్లి యిట్లన్నది. "నాకుమారుడు అరెస్టుకావలెనని నేను చాల త్వరపడుచుంటిని, నాకు యింక 100 గురు పుత్రులుండినను వారినందరిని స్వాతంత్ర యుద్ధమున కర్పించెడిదాననే. అతని జననకాలమున క్లేశమున కింత ఉపయోగపడునని నేననుకొనలేదు. యిప్పుడు శాంతముగా, నిశ్చింతతో చావగలను.

♦ ♦ ♦

12 తేది బొంబాయిలో 1000 మంది సత్యాగ్రహము గావించిరి.

... ...

అహమ్మదాబాదు గవర్నమెంటు ప్లీడరు వృత్తిని మానుకొన్నారట, యింకా చాలామంది త్యజిస్తారట.

... ...

వార్తలు.

వెంకటగిరి దివానుగా యింజనీయరు ఉద్యోగములోనున్న జి. సుబ్బారావుగారిని నియమిస్తారని వదంతిగావున్నది.

♦ ♦ ♦

శారదా శాసనోల్లంఘనము.

ఆదవాని లోకుర్ప జాతి గృహస్థుడు ఈనెల 7 తేది తనయింట రెండు బాల్య వివాహాలుచేసి ఊరేగింపుగూడ చేసినారట.

♦ ♦ ♦

పండిత మాలవ్యాగారు అసెంబ్లీకి రాజీనామాకొట్టి విదేశవస్త్రములు తెప్పించు వర్తకులవద్ద 3 మాసములువిదేశవస్త్రములు తెప్పి...కుండ ప్రమాణ పత్రాలు తీసుకొను

నెల్లూరుజిల్లా కనిగిరితాలూకా జమ్మలపాడు రేంజి యిలాకా గ్రామ రైతులు తే 16-10-1929 ది మూరళ్ళ వుప్పలపాడు గ్రామములో సమావేశమై గావించిన తీర్మానములు.

—o—

1. ఈ తాలూకాలో భూముల మెట్టనిబట్టి ప్రతి గ్రామమునకు తగు నీటి వసతులు గలుగజేయవలయుననియు, 1928 సంవత్సరము నవంబరు తే 1, 2, 3 తే లలో గలిగిన తుపానుకు ఈ రేంజిలో చాలా గ్రామముల చెరువులు తెగి చాలా నష్టమును గలుగజేసినవిగాన సదరు చెరువులు, అనగా ఎక్కువగా నష్టమును, బొత్తుగా తెగిపోయి నటువంటి ఉప్పలపాటియొక్కయు, పూరిమెట్లయొక్కయు గ్రామచెరువులను మరమ్మతులు చేయించవలయుననియు, ఈ సభవారు శ్రీ వెంకటగిరి మహారాజుగారిని కోరుచున్నారు.

2. మా గ్రామాదుల భూములు తేమకు దెలిసియున్నందున, మా గ్రామములలో పంటలు పండని సంవత్సరము మాకు కిస్తులో రిమిషన్ యిప్పించవలయుననియు, షుమారు 20 సంవత్సరముల నుంచి మా తాలూకా గ్రామాదులు బహు దుస్థితిలో యున్నవనియు కిస్తులో రెమిషన్ ముఖ్యముగా యివ్వవలయునని శ్రీ వెంకటగిరి రాజాగారిని ఈ సభవారు కోరుచున్నారు.

3. చాలావరకు ప్రతి గ్రామములోను అప్పులుయిచ్చు అనగా సహకార సంఘములు యున్నవి. గాని మా తాలూకా గ్రామములలో యింతవరకు

ణములు పని చేయుచుండెనివారు, తమరు షుమారు 10, 12 సంవత్సరముల క్రిందట ఏర్పాటు చేసిన యురేంజిమెంటు ప్రకారము నాలుగు, మూడు గ్రామముల గలిపి వక్కరికి కరణముగా యేర్పాటు చేసియున్నారు. ఇందువలన నలుగురు బ్రతుకుదానిని వక్కరికి యిచ్చియున్నారు. యిందువలన చాలా నష్టము గలుగుచున్నదిగాన, పూర్వపద్ధతి ప్రకారము కరణాల తిరిగి యేర్పాటు చేయవలయునని ఈ సభవారు శ్రీ వెంకటగిరి మహారాజాగారిని కోరుచున్నారు.

5. ధన ధాన్యములకెల్ల కేంద్రముగా వున్నదో, దాని కనుగుణ్యముగా నర్సారావుపేట మొదలుకొని పామూరు వరకు షుమారు 200 మైళ్ళపొడవు గలిగి ఒంగోలు మొదలుకొని కుర్చేడు మొదలగు గ్రామములవరకు 60 మైళ్ళ వెడల్పుగల్గి, కనిగిరి, కందుకూరు, పొదిలె, పామూరు, దర్శి, కుర్చేడు మొదలగు తాలూకాలు వ్యాపించియున్న మధ్య ప్రదేశములో రాకపోకల కనుగుణ్యముగానుండు మార్గములు లేవు. కోర్టులకు వెళ్ళవలయునంటే 70, 80 మైళ్ళు నడచిపోవలసి వచ్చుచున్నది. గాన ఈ మధ్య ప్రదేశములో అనుకూలమయిన రైలుమార్గము వేయుటకు శ్రీ నెల్లూరు జిల్లాబోర్డువారిని, రైల్వేశాఖవారిని ప్రోత్సహించి తగుయత్నము చేయవలయునని, ఈ సభవారు శ్రీవెంకటగిరి మహారాజాగారిని నెల్లూరు జిల్లాబోర్డు వారిని, ప్రార్థించుచున్నాము.

6. కుర్చేడు, దర్శి, మొదలగు తాలూకాలలో గుండ్లకమ్మనది ప్రవహించుచున్నది. సదరు గుండ్లకమ్మనదికి ప్రాని

గాన యీ సముద్రమునకు గుండ్లకమ్మ యుత్తరభాగముల ప్రాకుడలఅగును. గాన భూములవారు మద్రాసు గవర్నమెంటువారిని సదరు ప్రాజెక్టు సాంక్షను అనుకూలముగా యుండునట్లు చేయవలయునని ప్రోత్సహించి మాకోర్కె దీర్చవలయును శ్రీ వెంకటగిరి మహారాజాగారిని యీ సభవారు కోరుచున్నారు.

7. కందుకూరు, కనిగిరి, పామూరు, పొదిలె తాలూకాలోని బహులు ప్రతి సంవత్సరము కోటప్పకొండకు యాత్రచేయుటకు మాగ్రామము (వుప్పలపాటి) కి వచ్చుచున్నారు. వేసవికాల మయినంద శివరాత్రికి కొండకువెళ్ళు జనులకు మా గ్రామమునకు కొప్పెరపాడుమధ్య నున్న నీటికి యెండకును చాలాభాధపడుచున్నా తాలూకాబోర్డు వారికికోరినను నివ్వలే దిగనుక సదరు వుప్పలపాడు కొప్పెరపా గ్రామ మధ్యనున్న కొండప్రాంతమున మంచినీరుబావిని వసతిగృహములు నిర్మించుటకు శ్రీ వెంకటగిరిరాజాగారి మీందారుగారిని ప్రార్థిస్తావున్నాము.

ఇట్లు.
ఉప్పలపాడు 26-10-1929 } మూరెళ్ల లక్ష్మీకాంతయ సంఘాధ్యక్షులు
వెంకటగిరి జమీందారీ రైతులసభ

—o—

గ్రామ గ్రంథాలయము

పొదలకూరు.

—o—

పొదలకూరు గ్రామ గ్రంథాలయమును నిన్నటి దినము సాయంకాలము 6 ఘంటలకు శ్రీ గూడూరు డివిజన్ సబ్ కలెక్టరు వార … టి. యన్. రాఘవన్, ఐ.సి. … గారిచే నూతనముగా తెరువబడెను … యమన గూడూరు తాలూకా బోర్డు …టు శ్రీయుత పెళ్లేటి వెంకటసుబ్బా …రు ఫారెస్టు పంచాయితీ డిప్యుటీ తాసిల్ …ని వారలు బ్యాప్టిస్టు దొరవారు, … గ్రామములోని ఇతర ప్రముఖులనేకు …ప్రముఖులున్ను సభ నలంకరించియుండిరి. …సములో ఇలా విషయము నుగూర్చి …మను ఎంతన ఉత్సాహముతో పని … గ్రామమును అలంకరించి పచ్చతోర …లు కట్టి మంగళవాద్యములతో శ్రీ సబ్ …రు ఘోరవార అధ్యక్షతక్రింద సభ ప్రా …బడెను.

గ్రామ గ్రంథాలయముల ఆవశ్యకతను గూర్చియు, వాటి స్థాపనయందు లోకల్ బోర్డులయొక్క, గవర్నమెంటుయొక్క, ప్రజలయొక్క, వేర్వేరు బాధ్యతలనుగూర్చియు శ్రీయుత పెళ్లేటి వెంకటసుబ్బారెడ్డి గారున్ను మా గ్రామ అనుభవజ్ఞుడగు డాక్టరగు శ్రీయుత కే. యస్. ప్రసాదరావుగారున్ను విపులముగా నుపన్యసించిరి. అధ్యక్షులగు శ్రీ సబ్ కలెక్టరు ఘోరగారు గ్రామ గ్రంథాలయమునెట్లు గ్రామస్థుల విరామకాలమును సద్వినియోగపరచగలవో, గ్రామస్థుల ప్రాథమిక విద్యను యెట్లు అభివృద్ధి పరుపగలవో, విపులముగా నుడివిరి. అంత సభ అగ్రాసనాధిపతికి జయధ్వానములతో ముగిసెను. శ్రమనను కాలహరణమునను వెనుదీయక మా ప్రార్థన అంగీకరించి సభ నలంకరించి ప్రజలయందు గ్రంథాలయముల యెడ నూతన ప్రబోధము కలిగించినందులకు శ్రీయుత సబ్ కలెక్టరు వారికి మేము కృతజ్ఞతాపూర్వకముగ వందనము లర్పించుచున్నాము.

దీనిని స్థాపించుటకుగాను గవర్నమెంటు వారు రు 1.0 నూరురూపాయలను విరాళముగా నొసగిరి. ఇక వింత యెుత్తము ను గ్రామములోని విశాలహృదయులగు శ్రీయుతులు పిరేపల్లి వెంకటారామిరెడ్డి, తిక్క బ్రహ్మయ్య, పడవల సుబ్బరాయులు, తన్నీరు బ్రహ్మయ్యగార్లు ప్రీతితో నొసగిరి. గ్రంథముల నుంచుటకు దయార్ద్రహృదయులగు పార్లపల్లి గ్రామవాసులగు శ్రీయుత బొల్లు చెంచు నరసింహా శెట్టి గారొక అద్దముల బీరువ నొసగిరి.

అతి శీఘ్రకాలములోనే ఈ గ్రంథాలయమునకు కావలసిన భవనమొకటి యీ గ్రామవాస్తవ్యలయిన మ॥రా॥శ్రీ అకులూరు రామానుజం శెట్టి మొదలగుగాగల ప్రముఖుల సహాయముచే నిర్మింపబడగలదని నమ్ముచున్నాము.

దేగా రామిరెడ్డి.

ప్రెసిడెంటు విలేజి పంచాయితీ,

పొదలకూరు.

"జమీందారీరైతు"

—:o:—

ఇది పదునాలుగు జిల్లాల యందలి రైతులకు ఉపయోగపడు వారపత్రిక గాన ప్రకటనలు యీపత్రికయందుచేసిన గొప్పలాభముల బొందగలరు. (ఇందు రైతుల హక్కుబాధ్యతలు వ్యవసాయము, విద్య, ఆర్థికపరిస్థితులు వాని అభివృద్ధికి వలయు మార్గములు మున్నగువిషయములను గూర్చి చర్చించబడును. సంవత్సర చందా రు. 4 లు.)

—: ప్రకటన రేట్లు :—

పూర్తి పేజీ 1 సంవత్సరమునకు రు 360.

,, 6 మాసములకు రు 200.

,, 3 మాసములకు రు 110.

,, ఒకదఫా ప్రకటించుటకు రు 10.

ఒకకాలము 1 సంవత్సరమునకు రు 130.

,, 6 మాసములకు రు 70. } సగముకాలమునకు సగము రేటు.

,, 3 మాసములకు రు 40.

,, ఒకదఫా ప్రకటించుటకు రు 3—8—0.

ఒక కాలములో 5 అంగుళములకు యెక్కువగా నుండి నెలరోజులు ప్రకటించు నెడల దఫా 1-కి ... ... అం. 1-కి రు 0—4—6.

ఒకదఫా ప్రకటించుటకు మాత్రం ... ... అం. 1-కి రు 0—6—0.

5 అం॥లకు తక్కువ యున్నయెడల ... అం. 1-కి రు 0—5—0.

ఒకదఫా ప్రకటించుటకుమాత్రము... ... అం. 1-కి రు 0—7—0.

కోర్టుల ఖులాసా ప్రకటనలు:— 1 కాలములో 5 అం॥లకు 1 దఫాకు రు 4—0—0. ఇంతకు హెచ్చునెడల పైదామాషా ప్రకారము యేర్పడే మొత్తం.

అఖరు పేజీ—పూర్తి పేజీకి:— 1 సంవత్సరమునకు రు 400.

6 మాసములకు రు 220.

3 మాసములకు రు 120.

దఫా 1-కి రు 12.